సాక్షి
మహబూబాబాద్
ఆదివారం । 13 । ఆగస్టు । 2023



ప్రయాణికులకు గుడ్‌న్యూస్..
ఆర్టీసీ బస్సుల్లో జీపీఎస్ ట్రాకింగ్ సిస్టంను ఏర్పాటు చేశారు. 'గమ్యం' యాప్‌తో బస్సు ఎక్కడుందో తెలుసుకోవచ్చు.
- 8లో▸



హామీలను విస్మరించిన ప్రభుత్వం
అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ప్రభుత్వం విస్మరించిందని మాజీ మంత్రి పోరిక బలరాంనాయక్ అన్నారు.
- 9లో▸

గరిష్టం/కనిష్టం
$33^0/25^0$

వాతావరణం
జిల్లాలో ఉదయం ఆహ్లాదకరంగా ఉంటుంది. మధ్యాహ్నం ఉక్కపోత ఎండ ఎక్కువగా ఉంటుంది. సాయంత్రం చల్లగాలులు వీస్తాయి.

న్యూస్‌రీల్

సీజనల్ వ్యాధులతో అప్రమత్తంగా ఉండాలి

- డీఎంహెచ్‌ఓ డాక్టర్ అంబరీష



కురవి: ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల సిబ్బంది, వైద్యులు సమయపాలన పాటిస్తూ వర్షాకాలంలో సీజనల్‌గా వచ్చే వ్యాధులతో అప్రమత్తంగా ఉండాలని డీఎంహెచ్‌ఓ డాక్టర్ అంబరీష సూచించారు. మండలంలోని బలపాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని శనివారం డీఎంహెచ్‌ఓ డాక్టర్ అంబరీష సందర్శించారు. పీహెచ్‌సీని తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. వైద్య సేవలను పరిశీలించారు. పీహెచ్‌సీలు, ఆరోగ్య ఉప కేంద్రాల్లో నాణ్యమైన వైద్య సేవలందించాలన్నారు. జాతీయ ఆరోగ్య కార్యక్రమాల అమలులో నిర్లక్ష్యం వహించరాదని తెలిపారు. నిర్లక్ష్యం వహించిన వారిపై తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ఆస్పత్రిలో సహజ కాన్పులు జరిగేలా చూడాలని, తెలంగాణ హబ్ సేవలు అందరికి అందేలా చూడాలని ఆదేశించారు. నూతన పీహెచ్‌సీ భవన నిర్మాణ పనులను పరిశీలించి ఆస్పత్రి ఆవరణలో మొక్కలు నాటాలన్నారు. ఈకార్యక్రమంలో వైద్యాధికారి స్రవంతి,డీపీఓ రుక్మొద్దీన్, సబ్ యూనిట్ ఆఫీసర్ వడ్డెబోయిన శ్రీనివాస్, సర్పంచ్ ముండ్ల ప్రమీల, సిబ్బంది ఉన్నారు.

మొట్టమొదటి విద్యార్థి సంఘం ఏఐఎస్‌ఎఫ్



మహబూబాబాద్ అర్బన్: భారత దేశ మొట్టమొదటి విద్యార్థి సంఘం ఏఐఎస్‌ఎఫ్ అని ఆ సంఘం మాజీ జాతీయ నాయకుడు బి.విజయ్ సారథి అన్నారు. ఏఐఎస్‌ఎఫ్ విద్యార్థి సంఘం 88వ ఆవిర్భావ దినోత్సవ పురస్కరించుకొని శనివారం జిల్లా కేంద్రంలో ర్యాలీ నిర్వహించి తహసీల్దార్ కార్యాలయం ఎదుట జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ విద్య పరిరక్షణకై నూతన జాతీయ విద్య విధానానికి వ్యతిరేకంగా సమరశీల పోరాటాలు నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష ప్రధానకార్యదర్శులు వెలుగు శ్రావణ్, మాగం లోకేష్, జిల్లా నాయకులు బంధు మహేందర్, మేక వెంకటేష్, వికాస్, సాయి కుమార్, ఇందు, బిందు, రాంబాబు, సందీప్, ఉదయ్, అశోక్, హర్ష తదితరులు పాల్గొన్నారు.

శ్రీవారి దర్వాజకు ఇత్తడి తొడుగు



మహబూబాబాద్ రూరల్: జిల్లా కేంద్రంలోని శ్రీరామ ఆలయంలో కొలువై ఉన్న శ్రీ వేంకటేశ్వర స్వామి సన్నిధిలోని గర్భగుడి ప్రధాన దర్వాజకు ఇత్తడి తొడుగును భక్తులు కే.వెంకటరెడ్డి, గుడి భానుమతి, ఆర్. ప్రకాష్ చేయించారని ఆలయ ప్రధాన అర్చకుడు ఎంవీ.కృష్ణప్రసాద్ శనివారం తెలిపారు. అలాగే స్వామి వారి ఇతర అలంకరణ సామగ్రిని చల్లా నర్సింహారావు, జంగాల విజయ్ కుమార్, మాలే మహేష్‌లు సమర్పించారన్నారు.

ఉత్తమ దర్యాప్తు అధికారిగా జితేందర్‌రెడ్డి



వరంగల్ క్రైం: వరంగల్ పోలీస్ కమిషనరేట్‌లో ఎస్‌బీ ఏసీపీగా విధులు నిర్వహిస్తున్న యం.జితేందర్‌రెడ్డి కేంద్ర హోమ్ మినిస్టర్స్ ఉత్తమ దర్యాప్తు అధికారిగా ఎంపికయ్యారు. 2020లో హనుమకొండ ఏసీపీగా విధులు నిర్వహించే సమయంలో హనుమకొండ రాంనగర్ ప్రాంతంలో ఓయువతిపై అత్యాచారం, హత్య జరిగింది. ఈకేసులో ఉత్తమంగా దర్యాప్తు చేయడంతో నిందితుడికి యావజ్జీవ కారాగార శిక్ష పడింది. ఇందుకుగాను 2023 సంవత్సరానికి కేంద్ర ప్రభుత్వం జితేందర్‌రెడ్డికి యూనియన్ హోమ్ మినిస్టర్స్ ఉత్తమ దర్యాప్తు అధికారిగా అవార్డుకు ఎంపిక చేశారు. ఇందుకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం శనివారం ఉత్తర్వులు జారీ చేసింది. అవార్డుకు ఎంపికైన జితేందర్‌రెడ్డికి వరంగల్ పోలీస్ కమిషనర్ ఏవీ.రంగనాథ్ తో పాటు డీసీపీ పోలీస్ అధికారులు సిబ్బంది అభినందనలు తెలిపారు.

ఇళ్లు సరే.. కొనేవారేరి ?

ఇబ్బడిముబ్బడిగా అపార్ట్‌మెంట్ల నిర్మాణం

- అన్ని హంగులతో ఇండిపెండెంట్ ఇళ్లు
- మానుకోటలో హైదరాబాద్‌కు మించిన ధరలు
- కొనేవారి కోసం ఎదురుచూపులు



మహబూబాబాద్ పట్టణంలోని బహుళ అంతస్తుల భవనాలు

సాక్షి, మహబూబాబాద్: మారుమూల పట్టణంగా ఉన్న మానుకోట.. ఇప్పుడు జిల్లా కేంద్రంగా మారింది. దీంతో పట్టణీకరణ, విద్య, వైద్యం, వ్యాపార తదితర రంగాల్లో మార్పు వచ్చింది. దీనికి అనుగుణంగా పట్టణంలో నివాసం ఉండే వారి సంఖ్య కూడా పెరుగుతోంది. దీంతో జిల్లాకు చెందిన వారే కాకుండా హైదరాబాద్, విజయవాడకు చెందిన నిర్మాణ రంగ వ్యాపారులు మానుకోటలో మకాం వేశారు. వీరు నిర్మించిన భవనాలు కరోనాకు ముందు వేగంగా కొనుగోళ్లు అమ్మకాలు జరిగినా.. రెండు సంవత్సరాలుగా నిర్మించే వారే తప్పా కొనేవారు లేరనే ప్రచారం. దీంతో పలుచోట్ల అపార్ట్‌మెంట్లు, ఇండిపెండెంట్ ఇళ్ల నిర్మాణాలు చేసి కొనేవారి కోసం ఎదురు చూస్తున్నారు.

పెరిగిన నిర్మాణ ఖర్చులు

కరోనా తర్వాత నిర్మాణ రంగంలో వినియోగించే ముడి సరుకుల ధరలు ఆకాశాన్ని అంటాయి. స్టీలు, సిమెంట్, ఇసుక ధరలతోపాటు మేస్త్రీ, సెంట్రింగ్ రేట్లు భారీగా పెరిగాయి. అదేవిధంగా ప్లంబింగ్, ఎలక్ట్రికల్, కలర్స్, పీవోపీ, టైల్స్, మార్బుల్ గ్రానైట్ ధరలు రెట్టింపు అయ్యాయి. వీటికి అనుగుణంగా నిర్మాణంలో పనిచేసే కూలీల రేట్లు కూడా పెంచారు. జిల్లా కేంద్రంలో ఏ మూలకు వెళ్లినా రిజిస్ట్రేషన్ స్థలం గజం రూ. 15 వేలకు పైగా ఉంది. దీంతో వందగజాల స్థలంలో నిర్మించిన ఇండిపెండెంట్ ఇల్లు ధర గతంలో రూ. 40 లక్షలు, అపార్టుమెంట్ ప్లాట్ రూ.35 లక్షల లోపు వచ్చేది. కానీ ఇప్పుడు ఈ ధరలు రూ.50 లక్షలకు పైగా ఇండిపెండెంట్, అపార్టుమెంట్ ప్లాట్లు రూ.40లక్షలకు పైమాటే అంటున్నారు. ఏరియా, దిశ, వసతుల కల్పనతో రూ.70 లక్షలకు పైగా ధర పలుకుతున్న ప్లాట్లు, ఇళ్లు కూడా ఉన్నాయి. దీంతో సాధారణ, మధ్య తరగతితోపాటు ప్రభుత్వ ఉద్యోగులు కూడా ఇళ్లు కొనాలంటే భయపడుతున్నారు.

జిల్లాలో ధరలు ఇలా..
గజం స్థలానికి రూ.15వేలు
ఇండిపెండెంట్ ఇల్లు ధర రూ.50లక్షలు
అపార్ట్‌మెంట్ రూ.40 లక్షలు
పట్టణ సమీపంలో ఎకరం భూమి రూ.2 కోట్లు

అమాంతం పెరిగిన ధరలు

పట్టణీకరణ మూలంగా మహబూబాబాద్ పట్టణంలోని ప్లాట్లకే కాకుండా శివారు ప్రాంతాల్లోని భూములకు కూడా రెక్కలు వచ్చాయి. ప్రధానంగా నాలుగు సంవత్సరాల క్రితం కురవి రోడ్డులో ఎకరం భూమి రూ.30 నుంచి రూ.40 లక్షలు ఉంటే.. ఇప్పుడు రూ. రూ.2 కోట్లకు పైగా ఉంటుంది. రోడ్డు బిట్టు అయితే మరీ రూ. 4 కోట్లు కూడా పలుకుతుంది. ఇలా ఎక్కడ చూసినా గజం రూ.10 వేలకు తక్కువ లేదు. పలుచోట్ల రూ.50 వేలకు గజం కూడా ఉంది. అయితే పట్టణంలో రియల్టర్లు ఎక్కువ కావడంతో ఏడాది వరకు జోరుగా కొనుగోళ్లు అమ్మకాలు జరిగేవి. కానీ గత ఆరు నెలలుగా రియల్ ఎస్టేట్ వ్యాపారం మందగించిందని వ్యాపారులు చెబుతున్నారు. దీంతో లాభాలు వస్తాయని భూములు, ప్లాట్లు కొనుగోలు చేసిన వారు ప్రస్తుత పరిస్థితిని చూసి నష్టాలకు భూములు అమ్ముకోవాల్సి వస్తుంది.

వందలాది ఇళ్లు

జిల్లా కేంద్రంతోపాటు తొర్రూరు పట్టణంలో కూడా వందలాది ప్లాట్లు, ఇళ్లు నిర్మించి సేల్స్ బోర్డులు పెట్టి కొనేవారి కోసం ఎదురు చూస్తున్నారు. ప్రధానంగా రెడ్డిబజార్, పులిగోపాల్‌రెడ్డి నగర్, శనిగపురం రోడ్డు, వెంకటేశ్వర బజార్, కృష్ణకాలనీ, హస్తినాపురం కాలనీ, తొర్రూరు రోడ్డు, ఇల్లెందు రోడ్డు, గోపాలపురం, సలార్‌తండా, డోర్నకల్ రోడ్డు ప్రాంతాల్లో విక్రయాలకు సిద్ధంగా ఉన్న ఇళ్లు ఉన్నాయి. బిల్డర్లు స్థల యజమానితో 30 శాతం, 40 శాతం వాటాలకు ఒప్పందం కుదుర్చుకొని నిర్మిస్తే ఒక్కొక్క ఇంటికి లేదా ప్లాట్‌కు రూ. 5 లక్షల మేరకు లాభం వచ్చేవి. కానీ ఇప్పుడు అంతా తారుమారైందని, పెట్టిన పెట్టుబడులు వస్తే చాలు అన్నట్లు ఉందని బిల్డర్లు చెబుతున్నారు.

కొనాలంటే భయమేస్తోంది..



నేను టైలర్‌గా పని చేస్తుంటా. పట్టణంలో భూములు, అపార్ట్‌మెంట్ ధరలు పెరిగాయి. మధ్య తరగతి కుటుంబాలకు చెందిన వారు అపార్ట్‌మెంట్, ఇళ్ల స్థలం కొనలేని పరిస్థితి. రేట్లు ఎక్కువ మొత్తంలో పెరగడంతో కొనాలంటే భయమేస్తుంది.

– మేకల రమేశ్, టైలర్

ధరలు పెరుగుతాయని ఊహించలేదు..



జిల్లా కేంద్రంలో ప్లాట్లు, అపార్ట్‌మెంట్లు, ఇళ్లు కొనే పరిస్థితి లేదు. పెరిగిన ధరలతో ఏం కొనుగోలు చేయాలన్న ఆందోళన కలుగుతుంది. ధరలు ఇంతగా పెరుగుతాయని ఊహించలేదు. ప్రభుత్వ, ప్రైవేట్ వ్యక్తులు బ్యాంకుల్లో రుణాలు తీసుకుని ఇళ్లు కొనుగోలు చేద్దామన్న కొనలేరు.

-ఎస్‌కే.సలీం, నందమూరినగర్

బిక్షాటన చేసి.. బ్లీచింగ్ పౌడర్ వేసి..



బిక్షాటన చేస్తున్న వార్డు సభ్యుడు నవీన్‌రెడ్డి

నెల్లికుదురు: బిక్షాటన చేసి ఓ వార్డు సభ్యుడు నల్లాల బావిలో బ్లీచింగ్ పౌడర్ వేసిన సంఘటన మండల కేంద్రంలో శనివారం చోటు చేసుకుంది. మండలంలోని సీతారాపురం ఒకటవ వార్డు సభ్యుడు నవీన్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామంలో నల్లాల బావిలో పురుగులు వస్తున్నాయని పంచాయతీ కార్యదర్శిని అడిగాడు. బావిలో బ్లీచింగ్ పౌడర్ వేయడానికి నిధులు లేవని కార్యదర్శి నిర్లక్ష్యంగా సమాధానం చెప్పారు. దీంతో చేసేది ఏమిలేక మండల కేంద్రంలో బిక్షాటన చేసి బ్లీచింగ్ పౌడర్ వేశారు. కాగా ఈ విషయమై సర్పంచ్ బొడగం సోమేశ్వరి చంద్రారెడ్డిని వివరణ కోరగా వారం రోజుల క్రితం నల్లాల బావితో పాటు వాడవాడలా బ్లీచింగ్ పౌడర్ వేయించామని.. కావాలని నవీన్‌రెడ్డి ఊరు పరువు తీయడానికి ఇలాంటి పిచ్చి పనులు చేస్తున్నాడని వివరణ ఇచ్చారు.

సీపీఎస్‌ను రద్దు చేసేవరకు పోరాటం



ధర్నాలో మాట్లాడుతున్న మల్లారెడ్డి



హైదరాబాద్‌కు తరలుతున్న ఉపాధ్యాయులు, వారి కుటుంబ సభ్యులు

- యూఎస్‌పీసీ రాష్ట్ర స్టీరింగ్ కమిటీ సభ్యుడు మల్లారెడ్డి
- ఐక్య ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో ధర్నా

మహబూబాబాద్ అర్బన్: ఉద్యోగ ఉపాధ్యాయుల నూతన పెన్షన్ రద్దు అయ్యేవరకు పోరాటం ఆగదని యూఎస్‌పీసీ రాష్ట్ర స్టీరింగ్ కమిటీ సభ్యుడు ఎస్.మల్లారెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని ఐక్య ఉపాధ్యా య సంఘం ఆధ్వర్యంలో శనివారం ఎంఈఓ కా ర్యాలయం నుంచి అంబేడ్కర్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించి ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా రాష్ట్ర స్టీరింగ్ కమిటీ సభ్యుడు ఎస్.మల్లారెడ్డి మాట్లాడుతూ ఉద్యోగ ఉపాధ్యాయులు దాచుకున్న సొమ్ము (పెన్షన్ డబ్బులు) కార్పొరేట్లకు ప్రభుత్వం దాసోహం చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. కాంట్రిబ్యూషన్ పెన్షన్ స్కీం రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలన్నారు. ఉపాధ్యాయుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని, లేదంటే సెప్టెంబర్ ఒకటిన లక్షలాదిమంది ఉపాధ్యాయులతో చలో హైదరాబాద్ కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. అనంతరం కాంగ్రెస్, సీపీఎం, సీపీ ఐ, బీఎస్‌పీ, పీడీఎస్‌యూ నాయకులు ఉపాధ్యాయుల ధర్నాకు మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మురళీకృష్ణ, శ్రీశైలం, భాస్కర్, చాగంటి ప్రభాకర్, కవిత, యాకుబ్, విష్ణువర్ధన్‌రెడ్డి, ఐలయ్య, సాయిబాబు, సువర్ణ, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, కృష్ణ, నరేందర్,మంజుల, రజిత, మాధ వి, అనిత, సరిత, ఉపేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పాత పెన్షన్ సాధనే లక్ష్యం

హైదరాబాద్ నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో నిర్వహించిన చలో హైదరాబాద్ కార్యక్రమానికి జిల్లా కేంద్రం నుంచి ఉద్యోగ ఉపాధ్యాయులు, వారి కుటుంబ సభ్యులు శనివారం భారీగా తరలివెళ్లారు. ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర కార్యదర్శి ఆవునూరు రవి, రాష్ట్ర ప్రచార కార్యదర్శి శ్రీకాంత్‌నాయక్, మున్సిపల్ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు సింగు రమేష్ మాట్లాడారు. పాత పెన్షన్ సాధనే లక్ష్యంగా దశల వారీగా పోరాటాలు చేస్తున్నామన్నారు. సీపీఎస్‌ను రద్దు చేసే వరకు పోరాటం కొనసాగిస్తామని జిల్లా అధ్యక్షుడు పూసపాటి నాగముని తెలిపారు. ఈ కార్యక్రమానికి టీపీటీఎఫ్ సీనియర్ ఉపాధ్యాయులు సోమ గోవర్ధన్, కళ్యాం వీరారెడ్డి సంఘీభావం తెలుపగా జిల్లా ప్రధాన కార్యదర్శి గోపులక్ష్మీకాంత్, ఐటీ సెల్ కన్వీనర్ రఫీక్, హరినాయక్, నాగరాజు, ఉషారాణి, వీరన్న, అశోక్, రవికాంత్, శివకుమార్, భాస్కర్, కుమార్, రాణి, ఉషారాణి, జ్యోతి, రాధిక తదితరులు హైదరాబాద్‌కు తరలి వెళ్లారు.

నక్షత్ర తాబేలు లభ్యం



ఎస్సైకి నక్షత్ర తాబేలును అప్పగిస్తున్న యువకులు

మరిపెడ/మరిపెడ రూరల్: మరిపెడ మండలం అబ్బాయిపాలెం గ్రామ శివారులో కొందరి యువకులకు శనివారం రాత్రి అరుదైన నక్షత్ర తాబేలు లభ్యమైంది. మరిపెడ మున్సిపాలిటీకి చెందిన బోడ హరీష్, బోడ చరణ్, బోడ సాయి యువకులు బైక్‌పై ఓ పని నిమిత్తం అబ్బాయిపాలెం వెళ్లి వస్తుండగా గ్రామ శివారులో నక్షత్ర తాబేలును గుర్తించారు. యువకులు నక్షత్ర తాబేలును వెంట తీసుకొచ్చి మరిపెడ ఎస్సై పవన్‌కుమార్‌కు అప్పగించారు. నేడు (ఆదివారం) దానిని ఫారెస్టు అధికారులకు అప్పగించనున్నట్లు ఎస్సై పవన్‌కుమార్ పేర్కొన్నారు.

పేదలకు అండగా సీఎం కేసీఆర్

- ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్



చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే శంకర్‌నాయక్

నెహ్రూసెంటర్: రాష్ట్రంలో ప్రతీ పేదవాడి గుండెల్లో సీఎం కేసీఆర్ ఉంటారని ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ అన్నారు. జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను శనివారం బాధితులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతికి సీఎం కేసీఆర్ పాటుపడుతున్నారన్నారు. నియోజకవర్గంలోని 35 మంది బాధితులకు సీఎంఆర్‌ఎఫ్ రూ. 7.65లక్షల చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు లూనావత్ అశోక్, ఎండీ ఫరీద్, సత్యనారాయణ, నీలం దుర్గేష్, సంద వీరన్న, రావుల శ్రీనాథ్‌రెడ్డి, రావుల రవిచందర్‌రెడ్డి, మందుల రఘు తదితరులు పాల్గొన్నారు. అలాగే జిల్లా కేంద్రంలోని మెడికల్ కళాశాల వద్ద జిల్లా ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి నిర్మాణ పనులను ఎమ్మెల్యే పరిశీలించారు. మున్సిపల్ చైర్మన్ పాల్వాయి రాంమోహన్ రెడ్డి, వైస్ చైర్మన్ ఎండీ ఫరీద్, వార్డు కౌన్సిలర్ మార్నేని వెంకన్న, బీఆర్‌ఎస్ పట్టణ యువజన అధ్యక్షుడు యాళ్ల మురళీధర్‌రెడ్డి, కర్పూరపు గోపి, కోండ్ర ఎల్లయ్య తదితరులున్నారు.

నీరు లేకపోవడంతో బీటలు వాలిన వరి పంట



పాలకుల నిర్లక్ష్యం.. అన్నదాతల పాలిట శాపం..

పాలకుల నిర్లక్ష్యం అన్నదాతల పాలిట శాపమైంది. పంట పండుతుందనే ఆశతో బయ్యారం పెద్దచెరువు ఆయకట్టులో బయ్యారం సమీపంలో సాగు చేసిన వరి పంట మొలకదశలోనే నీరులేక వాడిపోతుంది. చెరువు నిండా నీరు ఉండి అలుగు ద్వారా వృథాగా పోతున్నా.. పట్టించుకునే నాథులే కరువయ్యాడు. ఇప్పటికైనా బయ్యారం పెద్దచెరువు పరిధిలోని చివరి ఆయకట్టు రైతులకు నీరు అందించేలా చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

– బయ్యారం

పేదల గుడిసెలను అడ్డుకోవడం సరికాదు



సమావేశంలో మాట్లాడుతున్న నాగయ్య

నెహ్రూసెంటర్: జిల్లా కేంద్రంలో ఇళ్లు లేని పేదలు వేసుకున్న గుడిసెలు వేయొద్దంటూ అడ్డుకోవడం సరికాదని సీపీఎం కేంద్ర కమిటీ సభ్యుడు జి.నాగయ్య అన్నారు. జిల్లా కేంద్రంలోని పెరుమాండ్ల జగన్నాథం భవన్‌లో శనివారం విలేకరులతో మాట్లాడారు. పేదలు గుడిసెలు వేసుకోకుండా పట్టాలు ఇవ్వకుండా ఎమ్మెల్యే అడ్డుకుంటున్నారని ఆరోపించారు. మహబూబాబాద్‌లో ఉన్న ప్రభుత్వ భూముల్లో ప్రత్యేక అధికారిని నియమించి సర్వే చేయించాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా పేదలు వేసుకున్న గుడిసెలకు పట్టాలు ఇవ్వాలని కోరారు. ఈ సమావేశంలో సీపీఎం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్, జిల్లా కార్యవర్గ సభ్యులు గునిగంటి రాజన్న, ఆకుల రాజు, అల్వాల వీరయ్య, శెట్టి వెంకన్న, కందునూరి శ్రీనివాస్ పాల్గొన్నారు.

జోన్ల వారీగా ఎస్‌జీఎఫ్‌ఐ క్రీడల విభజన

మహబూబాబాద్ అర్బన్: త్వరలో జిల్లాలో నిర్వహించే ఎస్‌జీఎఫ్‌ఐ క్రీడలు నాలుగు విధాలుగా విభజన చేయడం జరిగిందని స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆర్గనైజింగ్ సెక్రటరీ జ్యోతి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. మొదటి విభాగంలో మహబూబాబాద్ జోన్‌లో కేసముద్రం, డోర్నకల్, గార్ల, బయ్యారం, రెండో విభాగంలో మరిపెడ జోన్‌లో కురవి, సిరోలు, నర్సింహులపేట, చిన్నగూడురు, మూడో జోన్ తొర్రూర్‌లో నెల్లికుదురు, ఇనుగుర్తి, దంతాలపల్లి, పెద్దవంగర, నాలుగో జోన్ గూడురులో కొత్తగూడ, గంగారంగా విభజించామని, ఆయా జోన్‌లకు పీఈడీ, పీఈటీలను నియమించామన్నారు. ఈ నెల 16న జోన్ సెక్రటరీలను ఎన్నుకోవాలన్నారు. 19న డీఈఓతో సమావేశం నిర్వహిస్తామన్నారు.

యశోద మెడికల్ సెంటర్
ఎస్‌బిఐ పక్కన, నక్కలగుట్ట, హన్మకొండ
యశోద హాస్పిటల్స్
సూపర్ స్పెషాలిటీ వైద్యనిపుణులు మీ చేరువలో

ప్రత్యేకతలు	వైద్యులు	తేది - సమయం
సర్జికల్ గ్యాస్ట్రో వ్యాధులకు కన్సల్టేషన్: దీర్ఘకాలిక జీర్ణకోశ సంబంధిత సమస్యలు, కాలేయ సమస్యలు - కామెర్లు, లివర్ గడ్డలు, పిత్తాశయం, పిత్తనాళంలో రాళ్ళు, పేగుపూత అన్ని రకాల కడుపు సంబంధిత కాన్సర్స్, బేరియాట్రిక్ సర్జరీస్, అతి క్లిష్టమైన ఉదరసంబంధిత సర్జరీస్, అత్యాధునిక కీ హోల్ సర్జరీస్	డా॥ విజయ్ కుమార్ సి బడా	15-08-2023 ఉదయం 10 గం॥ నుండి మధ్యాహ్నం 3 గం॥ వరకు
న్యూరో & ఇంటర్వెన్షనల్ రేడియాలజి వ్యాధులు: మెదడులో రక్తనాళాలు బ్లాక్, రక్తనాళాలు మెలిక పడటం, కాన్పు తరువాత గర్భాశయంలో అధిక రక్తస్రావం, దగ్గినపుడు రక్తం పడటం, డయాలసిస్ ఫిస్టులా బ్లాక్	డా॥ సురేష్ గిరగాని	16-08-2023 ఉదయం 10 గం॥ నుండి మధ్యాహ్నం 3 గం॥ వరకు
కిడ్నీ వ్యాధులు: రోబోటిక్ సర్జరీ, కిడ్నీ ట్రాన్స్‌ప్లాంటేషన్, రీకన్‌స్ట్రక్టివ్ యూరాలజీ, ల్యాప్రోస్కోపిక్ యూరాలజీ, అడ్వాన్స్‌డ్ ఎండోయూరాలజీ, యూరో-ఆంకాలజీ, ఆండ్రాలజీ మరియు మేల్ ఇన్‌ఫెర్టిలిటీ, ఫీమేల్ & న్యూరో యూరాలజీ, పీడియాట్రిక్ యూరాలజీ	డా॥ రఘువీర్ మాటిరాజు	16-08-2023
క్యాన్సర్‌వ్యాధులకు కన్సల్టేషన్: మానని పుండ్లు, రొమ్ములో కణుతులు, గర్భసంచి కాన్సర్, థైరాయిడ్ కాన్సర్, జీర్ణకోశ కాన్సర్, రెక్టమ్ కాన్సర్, నోటి కాన్సర్, గొంతు కాన్సర్ మరియు పోస్టేట్ కాన్సర్	డా॥ హేమంత్ ఉదయరాజు	16-08-2023
ఊపిరితిత్తుల వ్యాధులకు కన్సల్టేషన్: దీర్ఘకాలిక దగ్గు, శ్వాసలో గురక, శ్వాస తీసుకోవటంలో కష్టం, ఆస్తమా, ఊపిరితిత్తులలో ఇన్ఫెక్షన్, ఊపిరితిత్తుల క్యాన్సర్, టిబి (క్షయ), అలర్జీ మరియు సిఓపిడి	డా॥ మొహమ్మద్ అంజద్ షరీఫ్	16-08-2023
రక్త సంబంధిత వ్యాధులు: ప్లేట్‌లెట్స్ సంఖ్య తగ్గడం/ పెరగడం, బ్లడ్ క్యాన్సర్, లింఫోమా, మైలోమా, రక్తహీనత, రక్త సంబంధిత వ్యాధులు, బోన్ మ్యారో ట్రాన్స్‌ప్లాంటేషన్ అన్ని రకాల బ్లడ్ కాన్సర్ సంబంధిత వ్యాధులు	డా॥ కె. కరుణ కుమార్	17-08-2023 ఉదయం 10 గం॥ నుండి మధ్యాహ్నం 3 గం॥ వరకు
ఆర్థోపెడిక్ / కీళ్ళమార్పిడి కన్సల్టేషన్: మోకాళ్ళు, తుంటి, మోచేయి, కీళ్ళ మార్పిడి, మరియు ఎముకల సంబంధిత వ్యాధులు	డా॥ జయకృష్ణ రెడ్డి టి	17-08-2023
సర్జికల్ గ్యాస్ట్రో వ్యాధులకు కన్సల్టేషన్: దీర్ఘకాలిక జీర్ణకోశ సంబంధిత సమస్యలు, కాలేయ సమస్యలు - కామెర్లు, లివర్ గడ్డలు, పిత్తాశయం, పిత్తనాళంలో రాళ్ళు, అతి క్లిష్టమైన ఉదర సంబంధిత సర్జరీస్, అత్యాధునిక కీ హోల్ & రోబోటిక్ సర్జరీస్	డా॥ పవన్ కె అద్దాల	18-08-2023 ఉదయం 10 గం॥ నుండి మధ్యాహ్నం 3 గం॥ వరకు
క్యాన్సర్‌వ్యాధులకు కన్సల్టేషన్: మానని పుండ్లు, రొమ్ములో కణుతులు, గర్భసంచి కాన్సర్, థైరాయిడ్ కాన్సర్, జీర్ణకోశ కాన్సర్, రెక్టమ్ కాన్సర్, నోటి కాన్సర్, గొంతు కాన్సర్ మరియు పోస్టేట్ కాన్సర్	డా॥ బి. రామకృష్ణ ప్రసాద్	18-08-2023
మెదడు, వెన్నెముక మరియు నరాల వ్యాధులకు కన్సల్టేషన్: తలనొప్పి, పక్షవాతం, మూర్ఛవ్యాధి, పార్కిన్ సన్స్, వెన్ను మరియు మెడనొప్పి, చేతులు, కాళ్ళ తిమ్మిర్లు, మతిమరుపు, నరాల బలహీనత, నిద్రలేమి సమస్యలు	డా॥ మోహన్ కృష్ణ జొన్నలగడ్డ	18-08-2023
క్యాన్సర్‌వ్యాధులకు కన్సల్టేషన్: మానని పుండ్లు, రొమ్ములో కణుతులు, గర్భసంచి కాన్సర్, థైరాయిడ్ కాన్సర్, జీర్ణకోశ కాన్సర్, రెక్టమ్ కాన్సర్, నోటి కాన్సర్, గొంతు కాన్సర్ మరియు పోస్టేట్ కాన్సర్	డా॥ ఎమ్.ఆర్. విశ్వతేజ	19-08-2023 ఉదయం 10 గం॥ నుండి మధ్యాహ్నం 3 గం॥ వరకు

అపాయింట్‌మెంట్ కొరకు: 0870 - 2427777 \| 2447778 \| 2447779

నకిలీ డాక్యుమెంట్లతో రిజిస్ట్రేషన్‌

- పోలీసులను ఆశ్రయించిన బాధితురాలు

హసన్‌పర్తి: నకిలీ డాక్యుమెంట్లతో కొందరు వ్యక్తులు తన భూమిని రిజిస్ట్రేషన్‌ చేశారని బాధితురాలు వైజయంతి తెలిపింది. ఈ మేరకు శనివారం హసన్‌పర్తి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. హన్మకొండ అడ్వకేట్‌ కాలనీకి చెందిన జగతిరావు 1986లో ఏనుగుల సుజాత బాయి, పావుశెట్టి ఆగయ్య వద్ద ఎనిమిది వందల గజాల భూమిని కొనుగోలు చేశారు. ఆ భూమిని జగతిరావు తన కూతురు వైజయంతి పేర సేల్‌ డీడ్‌ చేశాడు. ఇందులో నుంచి నాలుగు వందల గజాల భూమిని వైజయంతి తన సోదరి రామవరపు లక్ష్మి పేర రిజిస్ట్రేషన్‌ చేసింది. ఈ ఎనిమిది వందల గజాల భూమిని భీమారానికి చెందిన భాగ్యరాజ్‌ నకిలీ డాక్యుమెంట్లు తయారు చేసి విక్రయించారని వైజయంతి తెలిపింది. ఇందుకు కె.సత్యం, రాజేశ్వర్‌శర్మతో మరో ఇద్దరు సహకరించారని ఆమె వివరించింది. ఇందుకు కారకులైన వారిపై చర్యలు తీసుకోవాలని వైజయంతి కోరింది. దీనిపై బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ గోపీ తెలిపారు.

ప్రైవేట్‌ బ్యాంకులో ఘరానా మోసం..

- ఫండ్స్‌ను దారిమళ్లించిన డిప్యూటీ మేనేజర్‌
- అదుపులోకి తీసుకున్న పోలీసులు.. కేసు నమోదు

నర్సంపేట రూరల్‌ : ప్రైవేట్‌ బ్యాంకు డిప్యూటీ మేనేజర్‌ ఘరానా మోసం చేసి ఫండ్స్‌ను పక్కదారి పట్టించారు. ఈ ఘటన నర్సంపేట పట్టణంలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. వివరాలు ఇలా ఉన్నాయి. పట్టణంలోని ప్రధాన రహదారిపై ఓ ప్రైవేట్‌ బ్యాంకు కొనసాగుతోంది. ఇక్కడ డిప్యూటీ మేనేజర్‌ తన వక్రబుద్ధి ప్రదర్శించారు. బ్యాంకు ఫండ్స్‌ దారి మళ్లించారు. తప్పుడు డ్యాకుమెంట్స్‌ సృష్టించి లోన్స్‌ ఇచ్చినట్లు రికార్డులు తారుమారు చేశారు. దీనిపై ఉన్నతాధికారులకు అనుమానం వచ్చి పరిశీలించగా, రికార్డులు, నగదు, బంగారం తదితర అంశాల్లో పూర్తిగా వ్యత్యాసం కనిపించింది. డిప్యూటీ మేనేజర్‌పై స్థానిక పోలీస్‌ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు తెలిసింది. దీంతో పోలీసులు డిప్యూటీ మేనేజర్‌ను అదుపులోకి తీసుకున్నారు. అనంతరం ఆయన ఇంట్లో సోదాలు నిర్వహించి విలువైన పత్రాలు స్వాధీనం చేసుకున్నట్లు తెలిసింది. కాగా, ఈ ఘటనపై ఎస్సై రవిని వివరణ కోరగా బ్యాంక్‌లో జరిగిన అవకతవకలపై సంబంధిత ఉన్నతాధికారులు ఫిర్యాదు చేయగా డిప్యూటీ మేనేజర్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

రెడ్డి చికెన్‌ సెంటర్‌
కిషన్‌పుర, హన్మకొండ
Cell: 9989299661

'క్యాసినో' కోసం కన్నం..

- ఆన్‌లైన్‌ గేమ్‌లో డబ్బు పోగొట్టుకున్న విద్యార్థి
- ఎలాగైనా సంపాదించాలని చోరీకి నిర్ణయం
- ఐనవోలు, బొల్లికుంటలో దొంగతనాలు
- విద్యార్థితోపాటు స్నేహితుడి అరెస్ట్‌
- వివరాలు వెల్లడించిన ఈస్ట్‌జోన్‌ డీసీపీ


మామునూరు : నిందితుల అరెస్ట్‌ చూపుతున్న డీసీపీ రవీందర్‌ యాదవ్‌, ఏసీపీ సతీష్‌బాబు

మామునూరు:ఓ విద్యార్థి ఆన్‌లైన్‌ గేమ్‌ 'క్యాసినో'కు అలవాటు పడ్డాడు. ఆ గేమ్‌లో భారీగా నగదు పోగొట్టుకున్నాడు. చేసిన అప్పు తీర్చాలి. పోయిన డబ్బు ఎలాగైనా సంపాదించాలనుకున్నాడు. దీనికి చోరీలే మార్గమనుకున్నాడు. ఇంకేముందు తాళం వేసిన ఇళ్లకు కన్నం వేయడం మొదలుపెట్టాడు. చోరీ చేసిన డబ్బుతో ఆన్‌లైన్‌ గేమ్‌ ఆడుతూ జల్సాలు చేస్తున్నాడు. ఇలా చోరీలకు పాల్పడుతున్న ఓ విద్యార్థితోపాటు అతడికి సహకరించిన స్నేహితుడు శనివారం ఐనవోలు పోలీసుల చేతికి చిక్కగా వారి వద్ద నుంచి బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకున్నారు. ఈమేరకు శనివారం సాయంత్రం మామునూరు ఏసీపీ కార్యాలయంలో వరంగల్‌ ఈస్ట్‌ జోన్‌ డీసీపీ రవీందర్‌ యాదవ్‌ వివరాలు వెల్లడించారు. వరంగల్‌ జిల్లా వర్ధన్నపేట మండలం దమ్మన్నపేటకు చెందిన విద్యార్థి టెల్లి సందీప్‌ ఆన్‌లైన్‌ గేమ్‌ 'క్యాసినో'కు అలవాటు పడ్డాడు. ఈ గేమ్‌ కోసం అప్పు చేశారు. అనంతరం ఆడగా డబ్బు మొత్తం పోగొట్టుకున్నాడు. దీంతో అప్పు తీర్చేందుకు చోరీలు చేయాలని నిశ్చయించుకున్నాడు. తాళం వేసిన ఇళ్లల్లో చోరీలు చేయడం మొదలెట్టాడు. ఈ క్రమంలో గతనెల 23న ఐనవోలు మండల కేంద్రంలో పల్లకొండ రాజేష్‌ ఇంట్లో చోరీకి పాల్పడి రూ.80వేల నగదు, బంగారం, వెండి ఆభరణాలను అపహరించాడు. చోరీ చేసిన డబ్బు నుంచి రూ.60 వేలతో ఓ బైక్‌, రూ.30వేలతో ఫోన్‌ కొనుగోలు చేశాడు. అనంతరం జూలై 24న ఖిలా వరంగల్‌ మండలం బొల్లికుంట గ్రామంలో అడ్డ గట్ల ఎల్ల య్య ఇంట్లోకి చోరీకి పాల్పడ్డాడు. రూ.2వేల నగదుతోపాటు 2తులాల బంగారం,వెండి ఆభరణాలు అపహరించాడు. చోరీ చేసిన నగదు నుంచి రూ.2వేలు ఖర్చు చేశాడు. అనంతరం చోరీ చేసిన బంగారు, వెండి ఆభరణాలను తన స్నేహితుడు జనగామ జిల్లా పెద్దపహాడ్‌ గ్రామానికి చెందిన భూక్య సంపత్‌ వద్ద భద్రపర్చాడు. ఈ క్రమంలో శని వారం ఐనవోలు మండలం పున్నేలు గ్రామంలో వా హన తనిఖీలు చేస్తున్న ఎస్సై నవీన్‌కుమార్‌.. అనుమానాస్పందగా కనిపించిన సందీప్‌ను అదుపులోకి తీసుకున్నాడు. విచారించగా చోరీలకు పాల్పడుతున్నట్లు ఒప్పుకున్న సందీప్‌.. ఆ డబ్బును తన స్నేహితుడు భూక్య సంపత్‌ వద్ద దాచిపెట్టినట్లు తెలిపాడు. దీంతో సందీప్‌తోపాటు సంపత్‌ను అరెస్ట్‌ చేసి వారి వద్ద ఉన్న బంగారం, వెండి ఆభరణాలను స్వాధీనం చేసుకున్నట్లు డీసీపీ తెలిపారు. తల్లిదండ్రులకు తమ పిల్లలపై నిరంతరం పర్యవేక్షణ ఉండాలని మొబైల్‌ గేమ్స్‌ ఆడకుండా చూడాలని డీసీపీ సూచించారు. సమావేశంలో మామునూరు ఏసీపీ సతీష్‌ బాబు, మామునూరు, వర్ధన్నపేట సీఐలు క్రాంతికుమార్‌, శ్రీనివాస్‌, ఎస్సైలు కృష్ణవేణి, నవీన్‌కుమార్‌ పాల్గొన్నారు.

ద్విచక్రవాహనాల దొంగల అరెస్టు..


వరంగల్‌ క్రైం: నిందితుల అరెస్టు చూపుతున్న పోలీసులు

వరంగల్‌ క్రైం : వరంగల్‌ పోలీస్‌ కమిషనరేట్‌తోపాటు ఇతర ప్రాంతాల్లో బైక్‌లు, తాళం వేసి ఉన్న షట్టర్లల్లో చోరీలకు పాల్పడుతున్న ఇద్దరు దొంగలను సీసీఎస్‌, మట్టెవాడ, సుబేదారి పోలీసులు సంయుక్తంగా అరెస్టు చేసినట్లు క్రైం ఏసీపీ మల్లయ్య శనివారం తెలిపారు. నిందితుల నుంచి సుమారు రూ.6లక్షల విలువైన తొమ్మిది బైక్‌లు, రూ.1.60 లక్షల నగదు, రెండు సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు ఆయన తెలిపారు. వరంగల్‌ పోచమ్మమైదాన్‌ చెందిన బరిపట్ల సాయి వరంగల్‌ కమిషనరేట్‌తోపాటు మహబూబాబాద్‌ జిల్లాలో చోరీలకు పాల్పతుండగా పోలీసులు అరెస్టు చేసి జైలుకు తరలించారు. గత జూన్‌లో జైలు నుంచి విడుదలైన సాయి మరోమారు చోరీలకు పాల్పడుతుండగా పోలీసులు అరెస్ట్‌ చేశారు. మరో ఘటనలో హనుమకొండ దీన్‌దయాల్‌ కాలనీ చెందిన బూకరాజు సందీప్‌ వరంగల్‌ కమిషనరేట్‌ పరిధితో పాటు కరీంనగర్‌, ఖమ్మం ప్రాంతాల్లో ద్విచక్రవాహనాలు చోరీలకు పాల్పడుతుండగా పోలీసులు అరెస్టు చేసి జైలుకు తరలించారు. గత మే నెలలో ఖమ్మం జైలు నుంచి విడుదలైన సందీప్‌ మరోమారు వరంగల్‌ ,హైదరాబాద్‌లో తాళం వెసిన షట్టర్లు, ద్విచక్రవాహనాల చోరీకి పాల్పడ్డాడు. ఈ ఘటనపై దర్యాప్తు చేపట్టిన పోలీసులు పక్కా సమాచారంతో నిందితులను పట్టుకున్నారు. వరంగల్‌, హనుమకొండ ప్రాంతాల్లో అనుమానాస్పదంగా తిరుగుతున్న వీరిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అనంతరం విచారించగా తమ నేరాలను అంగీకరించారు. వీరి సమాచారంలో మిగతా ద్విచక్రవాహనాలు, నగదుతో పాటు ఇతర చోరీ సొత్తును స్వాధీనం చేసుకున్నట్లు క్రైమ్‌ ఏసీపీ తెలిపారు.

అప్పుల బాధతో రైతు ఆత్మహత్య


సింగరి రవి (ఫైల్‌)

టేకుమట్ల(రేగొండ): అప్పుల బాధతో పురుగుల మందు తాగి ఓ రైతు ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ ఘటన జయశంకర్‌ భూపాలపల్లి జిల్లా రేగొండ మండలం కోటంచలో శనివారం చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. కోటంచ గ్రామానికి చెందిన సింగరి రవి(48) తనకున్న రెండెకరాల భూమిలో వివిధ పంటలను సాగు చేసుకుంటున్నాడు. గత సంవత్సరం పంటలు పండకపోవడంతో పాటు, ఇటీవల కురిసిన వర్షాలకు పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయి. గతంలో చేసిన సుమారు రూ.5లక్షల మేర అప్పులు ఎలా తీర్చాలన్న బాధతో తీవ్ర మనస్తాపానికి గురై ఈ నెల 10న తెలవారుజామున ఇంట్లోని పురుగుల మందు తాగాడు. గమనించిన కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం చిట్యాల సామాజిక ఆరోగ్య కేంద్రానికి తరలించి ప్రథమ చికిత్స అందించారు. అనంతరం మెరుగైన చికిత్స కోసం వరంగల్‌ ఎంజీఎంకు తరలించగా చికిత్స పొందుతూ శనివారం మృతి చెందినట్లు తెలిపారు. కాగా మృతుడి కుమారుడు రాజేష్‌ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై శ్రీకాంత్‌రెడ్డి తెలిపారు.

16న ఎస్‌వీఎస్‌లో ప్లేస్‌మెంట్‌

హసన్‌పర్తి: భీమారంలోని ఎస్‌వీఎస్‌ ఇంజనీరింగ్‌ కళాశాలలో ఈనెల 16న ప్లేస్‌మెంట్‌ డ్రైవ్‌ నిర్వహిస్తున్నట్లు ఎస్‌వీఎస్‌ విద్యాసంస్థల చైర్మన్‌ డాక్టర్‌ ఎర్రబెల్లి తిరుమల్‌రావు తెలిపారు. క్యాప్‌ జెమిని, డిలైట్‌, ఏడీపీ, జేపీ మార్గోన్‌ కంపెనీలను ఆహ్వానిస్తున్నట్లు చెప్పారు. ఇంజనీరింగ్‌, ఏదైనా డిగ్రీలో 50శాతం మార్కులు సాధించిన అభ్యర్థులు ఇంటర్వ్యూలకు అర్హులన్నారు. 2020-2021, 2021-2022 2022- 2023 విద్యాసంవత్సరాల్లో డిగ్రీ చదివిన వారు ప్లేస్‌మెంట్‌కు హాజరుకావాలన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు ఈనెల 16వ తేదీ ఉదయం 9 గంటల లోపు ఒరిజినల్‌ సర్టిఫికెట్లతో రావాలన్నారు. ఉద్యోగానికి ఎంపికైన వారికి ఏడాదికి రూ.3 నుంచి రూ.8లక్షల వరకు వేతనం ఉంటుందన్నారు.

రోడ్డు ప్రమాదంలో వృద్ధుడి దుర్మరణం


పిచ్చయ్య (ఫైల్‌)

దేవరుప్పుల : జనగామ–సూర్యాపేట రహదారిపై కామారెడ్డిగూడెం స్టేజీ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వృద్ధుడు దుర్మరణం చెందాడు. మండలంలోని కామారెడ్డిగూడేనికి చెందిన మరిపెల్లి పిచ్చయ్య (70) శనివారం ఉదయం అంబేడ్కర్‌ విగ్రహం నుంచి షేక్‌బందగీ స్థూపం వైపునకు రోడ్డు దాటుతున్నాడు. ఈ క్రమంలో జనగామ నుంచి సూర్యాపేట వైపునకు వెళ్తున్న టాటా ఏస్‌ వాహనం ఢీకొనగా తీవ్రగాయాలపాలయ్యాడు. వెంటనే చికిత్స నిమిత్తం జనగామ ఏరియా ఆస్పత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు ధ్రువీకరించారు. మృతుడి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై కె.శ్రవణ్‌కుమార్‌ పేర్కొన్నారు.

చికిత్స పొందుతున్న రైతు మృతి

కాటారం: భారీ వర్షాలు, అన్నారం బ్యారేజీ బ్యాక్‌ వాటర్‌తో పంట నీట మునగడంతో అప్పుల పాలై ఆత్మహత్యకు యత్నించిన ఓ రైతు చికిత్స పొందుతూ మృతి చెందాడు. పోలీసుల కథనం ప్రకారం మండలం దామెరకుంటకు చెందిన అడుగూరి విశ్వనాథం(50) తనకు ఉన్న రెండెకరాల భూమితో పాటు ఐదు ఎకరాలు కౌలుకు తీసుకొని వరి సాగు చేస్తున్నాడు. గతేడాది పంట సాగు కోసం రూ.5లక్షల మేర అప్పు చేశాడు. భారీ వర్షాలతో అన్నారం బ్యారేజీ బ్యాక్‌ వాటర్‌ రావడంతో పంట పూర్తిగా నీటమునిగి నష్టపోయాడు. ఈ ఏడాది కూడా అదే భూమిలో వరి సాగు చేశాడు. పెట్టుబడి కోసం రూ.1.50లక్షలు అప్పు చేశాడు. బ్యాక్‌ వాటర్‌తో పంట మొత్తం నీట మునిగి నష్టం వాటిల్లింది. దీంతో రూ.6.50 లక్షల మేర అప్పు అయింది. అప్పు తీర్చే మార్గం లేకపోవడంతో గురువారం గడ్డి మందు తాగి ఆత్మహత్యకు యత్నించాడు. గమనించిన కుటుంబ సభ్యులు వరంగల్‌ ఎంజీఎం తరలించగా చికిత్స పొందుతూ శుక్రవారం రాత్రి మృతి చెందాడు. మృతుడి భార్య శంకరమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై అభినవ్‌ తెలిపారు.

ఉసురు తీసిన ఇసుక లారీ..

- బైక్‌ను ఢీకొన్న వాహనం
- అక్కడికక్కడే యువకుడి మృతి
- వెలిశాలలో ఘటన


కుమారస్వామి (ఫైల్‌)

టేకుమట్ల: ఇసుక లారీ ఓ యువకుడి ఉసురు తీసింది. ఈ ఘటన శనివారం జయశంకర్‌ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలం వెలిశాలలో జరిగింది. గ్రామానికి చెందిన ఊర కుమారస్వామి(30) తన ద్విచక్ర వాహనంపై పంగిడిపల్లి వైపునకు వస్తున్నాడు. ఈ క్రమంలో బూర్నపల్లి ఇసుక క్వారీకి వెళ్తున్న లారీ.. వెలిశాల హైలెవల్‌ కల్వర్టుపై ఎదురుగా ఢీకొంది. దీంతో కుమారస్వామి అక్కడికక్కడే మృతి చెందాడు. దీనిపై మృతుడి కుటుంబీకుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై గట్ల సుధాకర్‌ తెలిపారు. కాగా, పరిహారం అందించాలని డిమాండ్‌ చేస్తూ మృతుడి బంధువులు రోడ్డుపై ధర్నా చేపట్టారు. ఈ ధర్నాకు కాంగ్రెస్‌, బీజేపీ నాయకులు మద్దతు తెలిపారు. నిబంధనలకు విరుద్ధంగా ఇసుక రవాణా చేస్తున్నా అధికారులు పట్టించుకోకపోవడం లేదన్నారు. ఫలితంగా రోడ్డు ప్రమాదాలు సంభవిస్తున్నాయన్నారు. మృతుడి కుటుంబానికి పరిహారం వెంటనే చెల్లించాలని డిమాండ్‌ చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్‌ నియోజక వర్గ ఇన్‌చార్జ్‌ గండ్ర సత్యనారాయణ, బీజేపీ ఇన్‌చార్జ్‌ చందుపట్ల కీర్తిరెడ్డి, ఇతర నాయకులు పాల్గొన్నారు. చిట్యాల సీఐ వేణుచందర్‌, టేకుమట్ల, చిట్యాల, రేగొండ ఎస్సైలు సుధాకర్‌, షాఖాన్‌, శ్రీకాంత్‌రెడ్డి బందోబస్తు నిర్వహించారు.

ఎస్సైల దాతృత్వం..

మృతుడు కుమారస్వామి కుటుంబానికి చిట్యాల సీఐ వేణుచందర్‌, టేకుమట్ల, రేగొండ ఎస్సైలు సుధాకర్‌, శ్రీకాంత్‌రెడ్డి రూ.10వేల చొప్పున అందించి తమ దాతృత్వం చాటుకున్నారు. ఈ సందర్భంగా బాధితులు వారికి కృతజ్ఞతలు తెలిపారు.

బాలుడిని బలితీసుకున్న నిద్ర..

- నానమ్మను చూసేందుకు వెళ్తూ అనంతలోకాలకు...
- కునుకు తీస్తూ ఆటో నుంచి జారి పడి చిన్నారి మృతి
- జనగామలో ఘటన


ఆస్పత్రి ఆవరణలో రోదిస్తున్న బాలుడి తల్లి, కుటుంబ సభ్యులు


షరీఫ్‌ (ఫైల్‌)

జనగామ : అనారోగ్యంతో బాధపడుతున్న నానమ్మను చూసేందుకు తల్లిదండ్రులతో కలిసి ఆటోలో వెళ్తున్న ఓ బాలుడిని మృత్యువు.. నిద్ర రూపంలో కబళించింది. ఈ ఘటన శనివారం జిల్లా కేంద్రంలో జరిగింది. పాలకుర్తి మండలం మల్లంపల్లికి చెందిన ఇమామ్‌ పాషా, భార్య కర్మిషా బతుకుదెరువు నిమిత్తం ఘట్‌కేసర్‌కు వెళ్లారు. అక్కడే పాషా ఆటో నడిపించుకుంటూ.. కుమారుడు షరీఫ్‌(8), ఇద్దరు కూతుళ్లను పోషించుకుంటున్నాడు. రెండో శనివారం స్కూల్‌ లేకపోవడంతో తన తల్లి అనారోగ్యంగా ఉండడంతో భార్య, బిడ్డలతో కలిసి పాషా సొంత ఆటోలో బయలుదేరాడు. జనగామ పట్టణంలోని క్లాం కమాన్‌ వద్దకు రాగానే.. ముందు సీటులో ఉన్న బాలుడు షరీఫ్‌ కునుకు తీయడంతో ఆటో నుంచి కిందపడ్డాడు. తీవ్రగాయాలతో అపస్మారక స్థితిలోకి వెళ్లాడు. అటుగా వెళ్తున్న ఓ కారు ప్రయాణికులు.. బాబును వెంటనే జిల్లా ప్రభుత్వ జనరల్‌ ఆస్పత్రికి తరలించారు. తీసుకొచ్చిన అరగంట లోపే బాలుడు మృతి చెందాడు.

రోదనలతో మిన్నంటిన ఆస్పత్రి..

బాలుడి మృతితో తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు శోకసంద్రంలో మునిగారు. బాధితుల రోదనలతో ఆస్పత్రి ప్రాంగణం మిన్నంటింది. బాలుడు షరీఫ్‌ మృతి చెందినట్లు డాక్టర్లు ధ్రువీకరించగానే.. తల్లిదండ్రులు అక్కడే కుప్పకూలిపోయారు. మృతుడి ఇద్దరు చెల్లెళ్లు.. అన్నా మాట్లాడు అంటూ విగత జీవిగా ఉన్న తమ సోదరుడిని తట్టి లేపుతుంటే అక్కడే ఉన్న పేషెంట్లు, వైద్యులు కన్నీరు కార్చారు. సమాచారం అందుకున్న పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

ప్రయాణికులకు గుడ్‌న్యూస్‌..

- ఆర్టీసీ బస్సుల్లో జీపీఎస్‌ ట్రాకింగ్‌ ఏర్పాటు..
- ప్రారంభించిన ఆర్టీసీ ఎండీ సజ్జనార్‌


హనుమకొండ బస్‌ స్టేషన్‌లో 'గమ్యం' యాప్‌ ఆవిష్కరణను వీక్షిస్తున్న ప్రయాణికులు

హన్మకొండ: టీఎస్‌ ఆర్టీసీ.. ప్రయాణికుల ముంగిటకు మరో సాంకేతిక సహకారాన్ని తీసుకొచ్చింది. ఆర్టీసీ బస్సులకు సంబంధించిన సంపూర్ణ సహకారం అందించే 'గమ్యం వెహికిల్‌ ట్రాకింగ్‌' యాప్‌ను తీసుకొచ్చింది. ఈ యాప్‌ను శనివారం హైదరాబాద్‌ బస్‌ భవన్‌ నుంచి ఆర్టీసీ ఎండీ వి.సి.సజ్జనార్‌ ప్రారంభించారు. ప్రారంభోత్సవాన్ని ప్రయాణికులు వీక్షించేందుకు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని బస్‌ స్టేషన్‌లో డిజిటల్‌ స్క్రీన్‌ ఏర్పాటు చేశారు. ఇప్పటికే ఎక్స్‌ప్రెస్‌, డీలక్స్‌, సూపర్‌ లగ్జరీ, ఏసీ బస్సులో జీపీఎస్‌ పరికరాలు బిగించారు. ప్రస్తుతం ఎక్స్‌ప్రెస్‌ ఆపై బస్సుల్లో మాత్రమే జీపీఎస్‌ సమాచారం అందుబాటులోకి వచ్చింది. త్వరలో పల్లె వెలుగు బస్సులకు కూడా ఈ సౌకర్యం విస్తరించేందుకు యాజమాన్యం ఏర్పాటు చేస్తోంది. 'గమ్యం వెహికిల్‌ ట్రాకింగ్‌ యాప్‌'ను గూగుల్‌ ప్లే స్టోర్‌ నుంచి స్మార్ట్‌ ఫోన్‌లోకి డౌన్‌లోడ్‌ చేసుకోవాలి. ఈ యాప్‌ ద్వారా బస్సు ఎక్కడుందో తెలుసుకోవచ్చు. ఈ యాప్‌తో బస్సుల సమయం, ఏఏ బస్సులు ఏ సమయంలో అందుబాటులో ఉన్నాయో, బస్సు ఎక్కడికి వరకు వచ్చింది. బస్‌ స్టేషన్‌లు, బస్‌ స్టేజీల సమాచారం తెలుసుకోవచ్చు. ఈ యాప్‌ ప్రయాణికులకు ఎంతో దోహదపడుతుందని ఆర్టీసీ అధికారులు చెప్పారు.

మహిళల రక్షణకు ప్రాధాన్యం..

మహిళల రక్షణకు యాప్‌లో ప్రత్యేక ప్రాధాన్యం ఇచ్చారు. ప్రధానంగా హైదరాబాద్‌, సికింద్రాబాద్‌లో బస్‌ స్టేషన్‌లు, రూట్‌లు తెలియక చాలా మంది ఇబ్బందులు పడుతుంటారు. ఇలాంటి వారి కోసం గమ్యం యాప్‌లో 'ఫ్లాగే బస్సు' అనే ఆప్షన్‌ కూడా చేర్చారు. యాప్‌లోకి వెళ్లి ఫ్లాగే బస్‌ అనే చోట నొక్కితే (టచ్‌ చేస్తే) స్మార్ట్‌ ఫోన్‌లో ప్రత్యేక కలర్‌ వస్తుంది. ఈ కలర్‌తో ఉన్న స్మార్ట్‌ ఫోన్‌ను బస్సు ఎదుటగా చూపిస్తే డ్రైవర్‌ చూసి బస్సును నిలిపి మహిళలను ఎక్కించుకుంటారు. సమీపంలో ఉన్న బస్‌ స్టేజీలో దింపుతారు. ఈ మేరకు హైదరాబాద్‌లోని డ్రైవర్లకు ప్రత్యేక శిక్షణ ఇచ్చారు.

ఆయిల్‌ మిల్లులో చోరీ

- రూ.లక్ష అపహరణ


చోరీ జరిగిన తీరును పరిశీలిస్తున్న ఏసీపీ కిషన్‌

ఖిలా వరంగల్‌ : వరంగల్‌ కరీమాబాద్‌ రోడ్డులోని హరికృష్ణ ట్రేడర్స్‌, సంధ్య ఆయిల్‌ మిల్లులో శుక్రవారం అర్ధరాత్రి దుండగులు చోరీకి పాల్పడ్డారు. పోలీసుల కథనం ప్రకారం వరంగల్‌ రైల్వేగేట్‌ ప్రాంతం శాంతినగర్‌కు చెందిన వడ్డె లవన్‌కుకుమార్‌ కరీమాబాద్‌ రోడ్డులోని రామలక్ష్మణ్‌ గార్డెన్‌ ఎదుట లైన్‌లో హరికృష్ణ ట్రేడర్స్‌, సంధ్య ఆయిల్‌ మిల్లును ఏర్పాటు చేసుకుని కుటుంబాన్ని పోషిస్తున్నాడు. రోజు మాదిరిగానే రాత్రి 10గంటలకు మిల్లు ప్రధాన డోర్‌కు తాళం వేసి ఇంటికి వెళ్లాడు. శనివారం ఉదయం గుమస్తాలతోపాటు మిల్లుకు చేరుకున్నాడు. గేట్‌ ప్రధాన ద్వారం డోర్లు ధ్వంసం చేసి క్యాష్‌ కౌంటర్‌ తాళాలు పగుల గొట్టి ఉన్నాయి. చోరీ జరిగిందని గ్రహించిన లవన్‌కుమార్‌ వెంటనే మిల్స్‌కాలనీ పోలీసులకు సమాచారం అందజేశారు. ఏసీపీ బోనాల కిషన్‌, ఎస్సై శ్రీలత, క్లూస్‌ టీమ్‌ హుటాహుటినా ఘటనా స్థలికి చేరుకున్నారు. ఈ ఘటనలో రూ.లక్ష చోరీ జరిగిందని బాధితుడు లవన్‌కుమార్‌ లబోదిబోమన్నాడు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శ్రీలత తెలిపారు.

బిహార్‌ మహిళల హల్‌చల్‌..

- వాహనం ఆపి బలవంతంగా చందా వసూళ్లు
- ఇవ్వని వారికి బెదిరింపులు
- సాకరాశికుంట కట్టపై ఘటన


చందా అడుగుతున్న బిహార్‌ మహిళలు

ఖిలా వరంగల్‌: వరంగల్‌లో బిహార్‌ మహిళలు హల్‌చల్‌ చేస్తున్నారు. చందాలపేరుతో వాహనదారుల నుంచి బలవంత వసూళ్లకు పాల్పడుతున్నారు. లేవంటే ఇక అంతే.. దూర్భాషలాడుతూ బెదిరింపులకు పాల్పడుతున్నారు. ఈ ఘటన శనివారం ఉదయం వరంగల్‌ రైల్వేగేట్‌ ప్రాంతం సాకరాశికుంట కట్టపై జరిగింది. ఐదుగురు మహిళలు ఆటోలో కట్టపైకి చేరుకుని వాహనాలను ఆపి చందాపేరుతో నగదు వసూల్‌ చేశారు. ఇవ్వని వారిపై బెదిరింపుల పాల్పడ్డారు. స్థానికులు అక్కడి చేరుకుని ప్రశ్నించగానే వచ్చిన ఆటోలోనే వెళ్లిపోయారు. సదురు మహిళలు పంజాబీ, ఫ్యాంట్‌, షర్ట్‌ ధరించి ఉన్నారని, చేతిలో కర్రలు ఉన్నాయని స్థానికులు తెలిపారు. ఈ విషయం తెలిసిన వెంటనే మిల్స్‌కాలనీ పోలీసులు ఘటనా స్థలికి చేరుకుని వివరాలు సేకరించారు. పగలు రహదారులపై చందాలు అడగడం.. రాత్రి వేళల్లో తాళాలు వేసిన ఇళ్లల్లో చోరీలకు పాల్పడుతున్నట్లు పలువురు తెలిపారు. వీరిపై పోలీసులు ప్రత్యేక దృష్టి సారించాలని స్థానికులు కోరుతున్నారు.

సాక్షి క్లాసిఫైడ్స్‌

REAL ESTATE

PLOT DEVELOPMENT (OR) SALE

యూనివర్సిటీ మేన్‌రోడ్‌ మాత బార్‌ & రెస్టారెంట్‌ దగ్గరలో సుభాష్‌నగర్‌ లోని 3వ లేన్‌లో 40 వెడల్పు, 80 పొడుగు గల 355 Sq.Yds ప్లాటు డెవలప్‌మెంట్‌కి లేదా అమ్మకానికి కలదు. సంప్ర: 7095167309. [W-189132]

HOUSE FOR SALE

మామునూర్‌లోని ఎత్తైన జాగాలో South / East కార్నర్‌ 390 చ॥గజాల్లో 1560 Sft నిర్మిత ఇంటికై సంప్రదించండి. సెల్‌: 9032111600. [W-785646]

హన్మకొండ, పోస్టల్‌కాలనీలో 300 చ.గ.ల G+2 బిల్డింగ్‌ అమ్మకానికి కలదు. వెస్ట్‌ ఫేసింగ్‌, 100% వాస్తు గలది. సంప్ర: 9849283034. [W-785645]

OPEN PLOT FOR SALE

మన వరంగల్‌లోని శంభునిపేట సమీపంలో నాయుడు పెట్రోల్‌పంప్‌ వినాయకనగర్‌లో 170 గజాల ఓపెన్‌ ప్లాటు కలదు. సంప్ర: సెల్‌: 9849063958. [W-189129]

PLOT FOR SALE

Hanamkonda, Excise Colony (Back side of Circuit House Road) 343 Sq.Yards West Facing Plot for Sale. Cont: 6305227971. [W-785644]

Hyd హైవే ఫేసింగ్‌ చిన్నపెండ్యాల LP Resort ప్రక్కన West 200' Road, North 50' Road (102'x150') 1700 Sq.Yards కమర్షియల్‌ Plot అమ్మబడును. సెల్‌: 9781978970. [W-1002374]

హన్మకొండ చౌరస్తా నుండి 2KM దూరంలో 300 గజాల ప్లాటు తూర్పు ఫేస్‌ కలది. ఒక రూమ్‌ కట్టి ప్లాటు చుట్టూ 5F' గోడ గేట్‌ పెట్టినది. అమ్మకం గ॥ రూ॥ 23000/- ఫిక్స్‌డ్‌ నో బ్రోకర్స్‌. 9395561655. [W-785629]

శరవేగంగా అభివృద్ధి చెందుతున్న బెంగుళూరు హైవే తిమ్మాపూర్‌, కొత్తూరు, నందిగామ ఇళ్ళ మధ్యలో HMDA వెంచర్‌లో కే॥ 15 లక్షలకే ప్లాట్‌ సొంతం. లోన్‌ సౌకర్యం కలదు.(ఏజెంట్లు కావలెను) 9052254789. [HA-788519]

REAL ESTATE

ఇళ్లు, ఇళ్ల స్థలాలు, వ్యవసాయ, వ్యవసాయేతర భూములు వెంచర్ల కోసం ప్రముఖ సంస్థకు తక్షణం కావలెను. రియల్‌ ఎస్టేట్‌ ఏజెంట్లు తక్షణం సంప్ర : 9948801113 [HA-30033]

4 లైన్ల క్లాసిఫైడ్‌ ప్రకటన 260/- రూ॥
అదనపు లైను 60/- రూ॥ మాత్రమే
5% GST అదనము

SERVICES

సిరి అసోసియేట్స్‌: హౌస్‌, ఫ్లాట్‌, ఓపెన్‌ ప్లాట్‌, ల్యాండ్‌, వ్యవసాయ భూమి, వ్యక్తిగత, ఏ ప్రాపర్టీ అయినా మార్టిగేజ్‌ చేసుకొని వారంలో అమౌంట్‌ ఇప్పించబడును. సెల్‌: 9666142226. [W-189119]

మీ బంగారం తాకట్టులో ఉందా! వడ్డీ చెల్లించలేకపోతున్నారా! తాకట్టులో ఉన్న బంగారం విడిపించి ఈరోజు మార్కెట్‌ ధరకు కొనబడును. ఫోన్‌: 7013501541 [H-788615]

GRANITE MACHINES FOR SALE
a) SOCOMEC Italian 72 Multi Wire Variable Thickness Sparingly Used Cutting Machine, In Perfect Running Condition with All Accessories.
b) BARSANTI Italian 16 Head, Brand New Unused Fully Automatic Polishing Line, Perfect Trial Condition with All Accessories.
7397741830
BANGALORE

CHANGE OF NAME

I, SYADA ARISHAYA NOOR (Old Name), R/o. H.No.6-5-30, Machili Bazar, Hanamkonda, Warangal, Hanumakonda - 506001, T.S., I have changed my name as SYEDA ARSHIYA NOOR, W/o MOHAMMED SIRAJUDDIN (New Name) for all future purposes. [W-189131]

I, the undersigned SRIRANGAM KRISHNA (New Name), previously called SRIRANGAM KRISHNA MURTHY (Old Name) and residing at H.No.11-15-121, Kashibugga, Warangal Dist - 506002, Telangana State, India, and solemnly declare. [W-189130]

I, Gandra Vijaya (Old Name) W/o. Gandra Srinivas Rao, R/o. H.No. 6-45, Rangaiahpally (V), Regonda (M), Jayashankar Bhupalpally Dist-506348, TS., have changed my name as Gandra Jaya (New name) for all purposes. (Affidavit No. 26AA766598, dt. 19-07-2023). [WA-505]

I, Vardhelli Lakshmi (Old Name) W/o. Varidelli Malahal Rao, R/o. H.No. 31-1-382, Bhadrakali Nagar, Road No. 2, Komatipally, Hanumakonda Dist - 506009 T.S., have Changed my name as Vardelli Lakshmi (New Name) for all purposes. (Affidavit No. 26AA 766599, dt. 19-07-2023). [WA-505]

CHANGE OF NAME

I, Vardhelli Malhal Rao (Old Name) S/o. Varidelli Narsinga Rao, R/o. H.No. 31-1-382, Bhadrakali Nagar, Road No. 2, Komatipally, Hanumakonda Dist - 506009 T.S., have Changed my name as Varidelli Malahal Rao (New Name) for all purposes. (Affidavit No. 26AA 766590, dt. 19-07-2023). [WA-505]

MACHINES FOR SALE

TATA Hitachi Zaxis-370, Two Machines For Sale, Model-2021, Running Hours 15000, Good Running Conditions, @ Andhra Pradesh Granite (Midwest) Pvt.Ltd., Chimakurthy,Ongole - AP. Ph : 7032643709, 9000899762 [HA-501]

సెప్టిక్‌ ట్యాంక్‌ క్లీనర్‌

మీయొక్క సెప్టిక్‌ ట్యాంక్స్‌ నిండినవా? నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్‌ మిషన్‌ ద్వారా మీ సెప్టిక్‌ ట్యాంక్స్‌ క్లీన్‌ చేయబడును. సంప్ర॥ డి.యస్‌. రావు, సెల్‌: 9849145043. [W-189133]

WANTED

న్యూ బ్రాంచ్‌ ఆఫీస్‌లో టీం లీడర్స్‌, రిటైర్డ్‌, గృహిణిలు, స్టూడెంట్స్‌, నిరుద్యోగులు అర్జెంట్‌ జాయిన్‌. P/T - 18,500/-, F/T - 23,500/- Cont: 7013293846. [W-785643]

Wanted Hotel Maintenance Technician who knows (Plumbing & Electrical Works) and Kitchen Supervisor. Hotel in Hunter Road, Hanamkonda. Cell: 9390432296 [WA-7210]

సాయిశ్రీ జిరాక్స్‌, కిషన్‌పురలో పని చేయుటకు జిరాక్స్‌ నందు అనుభవం గల పురుషులు కావలెను. పార్ట్‌/ఫుల్‌ టైం. సాలరీ: 12,000/– సంప్ర: 9032178357. [WA-7211]

న్యూ బ్రాంచ్‌ ఆఫీస్‌లో టీం లీడర్స్‌, రిటైర్డ్‌, గృహిణిలు, స్టూడెంట్స్‌, నిరుద్యోగులు అర్జెంట్‌ జాయిన్‌. P/T - 18,500/-, F/T - 23,500/- Cont: 8328052336. [W-189127]

INC ఆఫీస్‌ నందు పని చేయుటకు యువతీ యువకులు కావలెను. P/T - 9K / F/T - 24K. ఇతర వివరాలకు ✆ 6300264252. [G-786475]

ప్రముఖ మహేంద్రా ట్రాక్టర్‌ ఫార్మ్‌ మిషనరీ ఇంప్లిమెంట్స్‌ డిస్ట్రిబ్యూషన్‌ కం.లో పని చేయుటకు అగ్రికల్చర్‌ ఇంప్లిమెంట్స్‌ అనుభవం గల సేల్స్‌ రిప్రజెంటేటివ్స్‌ కావలెను. సంప్ర: క్రాంతి: 9704813826, Email: v.kranthisharan@gmail.com [H-796928]

హవిలాహ్‌ అసోసియేట్స్‌ నందు వర్క్‌ చేయుటకు టెలీకాలర్స్‌ కావలెను. Good Looking Female మరియు మార్కెటింగ్‌ ఎగ్జిక్యూటివ్స్‌ కావలెను. 100 Ft. రోడ్‌, దర్గా రోడ్‌, NIT దగ్గర, కాజీపేట, సెల్‌: 7207946159. [M-9785]

మీ మొబైల్‌ ద్వారా మా కంపెనీ అడ్వర్టైజ్‌మెంట్‌ పంపుతూ వారం వారం అధిక ఆదాయం పొందండి. మీ అడ్రస్‌ వాట్సప్‌ చేయండి. వివరాలకు కాల్‌ చేయండి. 95736 33520, 90596 33520. [M-1221515]

షిర్డీసాయి వృద్ధుల ఆశ్రమము హైదరాబాద్‌లో పని చేయుటకు లేడి వార్డెన్స్‌, ఆయాలు, వార్డ్‌ బాయ్స్‌, భార్యాభర్తలు కావలెను. ఫోన్‌: 9391036931, 9246585901 [HA-11729]

లేపాక్షి హెల్త్‌కేర్‌ హైదరాబాద్‌ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్‌, నర్సులు కావలెను. ఫ్రీ వసతి+ భోజనం. జీ: 18K, ఏజెంట్‌ కమీషన్‌ 6K. ఫోన్‌: 9640400073. [HA-189320]

WANTED TEACHERS

Wanted Applications from Qualified and Experienced Teachers having excellent communication skills for all subjects (Pre Primary, Primary & Upper Primary) Sal: 10,000- 12,000. IIT, Biology & Telugu (High School), Salary: 10,000-20,000/-. Contact Immediately. Cont: Shantiniketan High School, Near Durgeshwara Swamy Temple, Warangal. Cell: 7995850051. [WA-16659]

మీ చిన్నారి పుట్టినరోజు శుభాకాంక్షలను ఇప్పుడు సాక్షి ద్వారా తెలియజేయండి
కేవలం రూ.500/- మాత్రమే

ఈ సెక్షన్‌లో ప్రకటనల కొరకై సంప్రదించండి
హన్మకొండ : 9010144453
వరంగల్‌ : 9705748198
నర్సంపేట : 9010144453
జనగామ : 9951602871
మహబూబాబాద్‌ : 9010144453
పరకాల : 9010299096
జయశంకర్‌ భూపాలపల్లి : 9705748198

గమనిక
సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్‌ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్‌ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్‌ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్‌/ డిపాజిట్‌ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.